కరీంనగర్ డిసిసి మైనారిటీ విభాగం కార్యదర్శి షేక్ సాబీర్ అలీ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం

జమ్మికుంట ఆగస్టు 15 (వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ బాబు 36వ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు జమ్మికుంట లోని స్పందన రక్త నిధి కేంద్రంలో రక్త దాన శిబిరం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వివిధ వర్గాలకు చెందిన12 మంది రక్త దాతలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఇట్టి రక్తదాన శిబిరాన్ని వొడితల ప్రణవ్ బాబు సందర్శించి రక్తదాతలను అభినందించడం తోపాటు ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతతో రక్తదానం చేయాలని తద్వారా మన ఆరోగ్యంతో పాటు ఇతరులను కూడా ప్రాణపాయం నుండి మనం కాపాడగలిగిన వాళ్లమవుతామని రక్తదానం పట్ల యువత సమాజంలో చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది.

ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన కరీంనగర్ డిసిసి మైనారిటీ విభాగం కార్యదర్శి షేక్ సాబిర్ అలీ మాట్లాడుతూ ఇప్పటివరకు పలుమార్లు రక్తదానం చేసినను ఈరోజు ప్రణవ్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు

ఆరోగ్యపరంగా, కుటుంబ పరంగా సుఖ సంతోషాలతో పాటు సామాజ పరంగా అభివృద్ధి పథంలో కొనసాగాలని ఆకాంక్షించటం జరిగింది.

ఈ కార్యక్రమంలో షేక్ సాబీర్ అలీ, యండి సలీం, యండి అఫ్జల్, ఎండి జాకీర్ , షేక్ సాజిద్ అలీ, ఎండి గయాస్, కొలుగూరి రాజ్ కుమార్, పోతుల సందీప్, కుండె చిరంజీవి, పుట్ట బత్తిని శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, భాస్కర్, అనిల్ తోపాటు స్పందన రక్త నిధి కేంద్రం ఇంచార్జ్ చింతల రాజిరెడ్డి మరియు టెక్నీషియన్స్ గెల్లు రాజు రోహిత్ రెడ్డిలు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరణ చేసిన కొప్పుల ప్రసాద్

వేములవాడ, ఆగస్టు 15, (వాయిస్ టుడే) టీడబ్ల్యూజెఎఫ్ వేములవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేములవాడ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో కొప్పుల ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా మాట్లాడుతూ.. భారతదేశం మొత్తం ఈరోజు ఆనందంగా జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, మనం ప్రశాంతమైన జీవితాన్ని గడపడం కోసం ఎందరో మహానుభావులు ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను స్మరిస్తూ,ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం, ఎన్నో త్యాగాలు, పోరాటాల తర్వాత వలస పాలన విముక్తి తరువాత స్వాతంత్రం సిద్ధించిందని స్వాతంత్రోద్యమం చరిత్రను సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొప్పుల ప్రసాద్, జాతీయ కౌన్సిల్ మెంబర్ ఎండి. యూసుఫ్, జిల్లా అధ్యక్షులు పేరుక రవి, ప్రధాన కార్యదర్శి ఆవదూత శ్రీధర్, సుంకర నరేందర్, చింతల శ్రీనివాస్, కవ్వల సురేందర్, బొప్ప బిక్షపతి, వెంకట మల్లు, తోట శేఖర్, ప్రవీణ్, షబ్బీర్, రఫిక్, షరీఫ్, సత్యం, జర్నలిస్టులు తదితరులు పాల్గొని నియోజకవర్గ ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

టి వై జె ఎఫ్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జమ్మికుంట ఆగస్టు 15 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణంలో తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫెడరేషన్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు నీల నాగరాజు ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నేదురు సమ్మయ్య హాజరయ్యారు. అనంతరం అధ్యక్షులు నీల నాగరాజు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం కృషి చేసిన ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలం ఈ స్వతంత్రం. దేశ రూపకల్పన కోసం వారు పడిన కష్టం, త్యాగం, చిరస్మరణీయం . ఈ 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వారిని స్మరించుకొని, అందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారతదేశంలో కుల మత విభేదాలు లేకుండా కలిసి జరుపుకునే జెండా పండుగ ఈ స్వాతంత్ర దినోత్సవం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీ వై జె ఎఫ్ ఉపాధ్యక్షులు మద్దెర్ల కుమారస్వామి, మోరె ప్రశాంత్, అక్కపెల్లి నవీన్ కుమార్, బడుగు రవికుమార్, కనవేని సతీష్ కుమార్, ముజీబ్, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో ఘనంగా 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కరీంనగర్ ఆగస్టు 15(వాయిస్ టుడే)కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో గురువారం నాడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ క్వార్టర్స్ గాడ్స్ వద్ద పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్., మరియు కమీషనరేట్ పరిపాలన కార్యాలయం (సిపిఓ) వద్ద అడిషనల్ డిసిపి (పరిపాలన%డ% శాంతిభద్రతలు) ఎ లక్ష్మీనారాయణలు జాతీయ పతాకాలను ఎగురవేశారు. అనంతరం గౌరవ వందనాలు స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి స్వీట్ల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమాల్లో కమీషనరేట్ లోని పోలీసు ఉన్నతాధికారులతోపాటు మినిస్ట్రీరియల్ విభాగం అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం రోజు హుజురాబాద్ పట్టణం బంద్

హిందువులపై దాడికి నిరసనగా పట్టణ బంద్

హుజూరాబాద్ ఆగస్టు 15 (వాయిస్ టుడే): బంగ్లాదేశ్ లో జరిగిన హిందువుల పై దాడి కి నిరసనగా విశ్వహిందూ పరిషత్, హిందూ ఐక్యవేదిక పిలుపు మేరకు శుక్రవారం రోజు హుజురాబాద్ పట్టణం బంద్ కు పిలుపునివ్వడం జరిగింది.వ్యాపార సంఘాలు, విద్యాలయాలు కళాశాలలు స్వచ్ఛందంగా సహకరిస్తున్నాయి. దీనికి ప్రజలు సహకరించి విజయవంత చేయగలరు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జనరల్ సెక్రెటరీ కనకం శ్రీనివాస్ మండల ప్రెసిడెంట్ కంకణాల రమేష్ రెడ్డి, హిందుత్వ వాది గంగిశెట్టి రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయకుమార్,22 వార్డ్ కౌన్సిలర్ పైల వెంకట్ రెడ్డి,26 వార్డ్ కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య నరసింహారెడ్డి, కిరాణా వర్తక సంఘం ప్రెసిడెంట్ శిలా రాజేంద్రప్రసాద్ డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొల్లు శ్రీనివాస్, యాంసని శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్లేట్లు గ్లాసుల పంపిణీ చేసిన దయ్యాల రాజశేఖర్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 15: బోయిన్పల్లి మండలం తడగొండ గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు దయ్యాల రాజశేఖర్ ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రమేష్ ,పంచాయతీ కార్యదర్శి మల్లేశ్,ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్,సింగిల్ విండో డైరెక్టర్ గుడి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ చిందం రమేష్ ,మాజీ కో ఆప్షన్ హైమద్ హుస్సేన్, నాయకులు చేపూరి కనకయ్య, దూస వెంకటేశం, మన్నె నగేష్ విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన చిందం నరసయ్య

కరీంనగర్ ఆగస్టు 15(వాయిస్ టుడే)తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం రోజు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్షుడు చిందం నరసయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆజాది కా అమృత్ మహోత్సవ్ 75 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రప్రథమంగా కాలనీలో జాతీయ జెండా గద్దెను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కాలనీ ప్రజలకు , భవిష్యత్ తరాలకు దేశభక్తిని పెంపొందించే విధంగా ప్రస్తుతం కాలనీలోని జెండా గద్దె విస్తరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఎందరో మహానుభావుల చిత్రాలను, విగ్రహాలను జెండా గద్దె చుట్టూ త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గత మూడు సంవత్సరాలుగా కాలనీలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ అసోసియేషన్ బాధ్యులు సల్ల రాజయ్య, ఐతం వెంకన్న, సిరిపురం శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, మృత్యుంజయం ,బండి మొగిలి, కుమార్, నరాల ప్రవీణ్, చిందం అంజి, మహేష్, రాజీవ్ పటేల్, బొంతల కళ్యాణ్ చంద్ర, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు తిరునగిరి చక్రధర స్వామి తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఘనంగా ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు

బ్రాహ్మణ, క్రిస్టియన్, ముస్లిం పెద్దల ఆశీర్వాదాలు అందుకున్న ప్రణవ్

జమ్మికుంట ఆగస్టు 15 (వాయిస్ టుడే): హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు జన్మదిన సందర్భంగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. బ్రాహ్మణులు, ముస్లిం పెద్దలు, క్రిస్టియన్స్ ఫాదర్స్ వొడితల ప్రణవ్ బాబు గారిని ఆశీర్వదించడం జరిగింది. వొడితల ప్రణవ్ బాబు కి గజమాలవేసి శాలువాలతో సత్కరించి కేక్ కటింగ్ చేయించడం జరిగింది. జమ్మికుంట మండలం పట్టణం లో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ అభిమానులు చాలామంది పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. అలాగే జమ్మికుంట అయ్యప్ప స్వామి టెంపుల్ లో పూజలు నిర్వహించి అయ్యప్ప మాల వేసుకున్న స్వాములకు భిక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే జమ్మికుంట శివాలయంలో జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశిని స్వప్నకోటి వైస్ చైర్ పర్సన్ జమ్మికుంట, సుంకరి రమేష్ పట్టణ అధ్యక్షులు, పోనగంటి మల్లయ్య మాజీ సర్పంచ్ కౌన్సిలర్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సాయిని రవి, కౌన్సిలర్లు వీరన్న,బిక్షపతి, స్వరూప శ్రీహరి,దేశిని రాధా సదానందం,శ్రీపతి నరేష్, పొనగంటి సారంగం, పొనగంటి రాము, కుదాడి రాజన్న, దిడ్డి రాము, రావికంటి రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడపు సారంగపాణి, ములుగురి సదయ్య,పుల్లూరి సదానందం,మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు రేణుక శివ, యూత్ కాంగ్రెస్ నాయకులు సజ్జు, సత్తిరెడ్డి శ్రీనివాస్, పరుశురాం, పాతకాల అనిల్, దొడ్డ శ్రీకాంత్, నవీన్, అజయ్, సలీం, ముద్దమల్ల రవి, అయోధ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జన భాందవుడికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

ఘనంగా వొడితల ప్రణవ్ పుట్టిన రోజు వేడుకలు.

కార్యకర్తలతో,అభిమానులతో ఉత్సాహంగా గడిపిన బర్త్ డే బాయ్.

అటు జెండా పండుగ ఇటు ప్రణవ్ బర్త్డే సెలబ్రేషన్స్ తో కిక్కిరిసిన పార్టీ ఆఫీస్.

ఆన్ని మతాల వారి ఆశీర్వాదాలు తీసుకున్న ప్రణవ్.

అనాధ పిల్లల మధ్య పుట్టిన రోజు వేడుకలు.

పుట్టిన రోజున రైతులకు 2 లక్షల రుణమాఫీ కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ప్రణవ్

వివిధ మాధ్యమల ద్వారా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు.

హుజూరాబాద్ ఆగస్టు 15 (వాయిస్ టుడే): తన పుట్టిన రోజు సందర్భంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ కావడం పట్ల ప్రణవ్ సంతోషాన్ని వ్యక్తపరిచారు.హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వొడితల ప్రణవ్ జన్మదిన వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా అభిమానులు,పార్టీ కార్యకర్తలు నాయకులు ఘనంగా నిర్వహించారు.ఆయన నివాస స్థలం అయిన సింగపూర్ లో ఉదయం నుండే అభిమానుల కోలాహలంతో సందడిగా మారింది.ప్రణవ్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమానులు రక్త దాన శిబిరాలు,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.కాగా ఉదయాన్నే పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ తర్వాత ఆన్ని మతాల వారు ఆశీర్వాదాలు అందజేశారు.అనంతరం చెల్పూర్ లోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి,ఇళ్ళందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,వేద పండితులు స్వామి వారి ప్రసాదంతో పాటు ఆశీర్వాదం అందించారు.అనంతరం జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ప్రణవ్ పాల్గొన్నారు.పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం నిర్వహిస్తున్న ప్రణవ్ నిండు నూరేళ్ళ ఆయుష్షుతో వర్ధిల్లాలని వారు కోరుకున్నారు.జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను ఆయన కట్ చేసి,కొత్తపల్లిలోని అనాధశ్రయంలో పిల్లల మధ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు.అనంతరం మారుతినగర్ లోని అయ్యప్ప స్వామీ దేవాలయంలో పుట్టిన రోజు సందర్భంగా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు.హుజురాబాద్ తో పాటు ఆన్ని మండలాల్లో నాయకులు,కార్యకర్తలు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ నా పుట్టిన రోజున రైతులకు 2 లక్షల రుణమాఫీ కావడం సంతోషాన్ని కలిగించిందని,రైతే-రాజు అన్న పదానికి కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే సార్థకం చేస్తుందని,చెప్పిన విధంగా ఆరు గ్యారెంటీలు,రైతు రుణమాఫీ చేసి రైతుల కన్నీళ్లు తుడిచామని రాబోయే కాలంలో ప్రజలకు మరింత సేవ చేస్తానని,హుజురాబాద్ ప్రాంతంలో ఉన్న సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు.

సబ్ కోర్టు ఆవరణ లో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

హుజూరాబాద్ ఆగస్టు 15 (వాయిస్ టుడే): హుజూరాబాద్ సబ్ కోర్ట్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి కరీంనగర్ జిల్లా లీగల్ సెల్ మేజిస్ట్రేట్ సెక్రటరీ వి. వెంకటేశం మరియు ప్రైనిపుల్ జూనియర్ సివిల్ జడ్జి పి. అలేఖ్య , ఫాస్ట్ అడిసినల్ జూనియర్ జడ్జి పద్మ సాయి శ్రీ, సెకండ్ అడిసినల్ జూనియర్ సివిల్ జడ్జి జీ. స్వాతి హాజరై 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తీవర్ణ పథకాన్ని ఆవిష్కరించి లీగల్ సెల్ సేవలు వినియోగించుకోవాలని సంబాశించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, కార్యదర్శి బండి రమేష్ తో పాటు లీగల్ సెల్ ప్యానల్ అడ్వకేట్ అప్పని రాజు మరియు పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు లీగల్ సెల్ వాలంటీర్ చల్లూరి రాజు తదితరులు పాల్గొన్నారు.